ఛత్తీస్‌గఢ్ మారణకాండను ఖండించండి

సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ

ముషీరాబాద్, అక్టోబర్ 6: ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ తులతులి అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ పేరిట 31 మంది సీపీఐ మావోయిస్టులను చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రకటించింది. ఘటన జరిగి 24 ఘంటలు గడుస్తున్నా మృతుల ఫొటోలు, వారి వివరాలను పోలీసులు ప్రకటించకపోవడం చట్టవిరుద్ధమని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి.సూర్యం పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో భాగంగా పక్కా సమాచారంతోనే ఈ చర్యకు పాల్పడిందని విమర్శించారు.

అనాథలకు స్కై ఫౌండేషన్ చేయూత

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 6: స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌పై ఉంటున్న నిరాశ్రయులు, అనాథలకు దుస్తులను అందజేశారు. అనంతరం వారికి ప్రథమ చికిత్స చేసి మందులను అందించినట్టు అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు.

అనాథలకు ప్రథమ చికిత్స చేస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు సంజీవ్‌కుమార్

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

● పలు మండపాల్లో అమ్మవార్లకు పూజలు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 6: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లలితా దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, నాగులు, హన్మంతరావు, ఆలయ మాజీ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, మాజీ సభ్యుడు నాగేందర్‌యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు టి.రాజేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.



మారేడ్‌పల్లి దుర్గామాత మండపంలో పూజలు చేసిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, తదితరులు

ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యదవ్

బోయిన్‌పల్లిలో శరన్నవరాత్రి పూజలు

బొల్లారం: న్యూబోయిన్‌పల్లిలోని కంసారి బజార్ వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్, బోలా శంకర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బెన్నీ, నాగరాజు, శివ, మహవీర్, సురేశ్, గోపన, శాంతన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణదేవి రూపంలో

బేగంపేట్: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు అన్నపూర్ణదేవి రూపంలో దర్శనం ఇచ్చారు. నాట్య మయూరి డ్యాన్స్ అకాడమీ హైదరాబాద్ వారు సాంస్కృతిక ప్రదర్శించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బేగంపేట్‌లోని కట్టమైసమ్మ, సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయాన్ని ఆదివారం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దర్శించుకున్నారు. పూజల అనంతరం కట్టమైసమ్మ ఆలయంలో తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్, ఈవో అంబుజా, సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ సన్నిధిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అమీర్‌పేట్: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని దేవాలయ ఈవో బి.కృష్ణ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నేత బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇందిరానగర్‌కాలనీలో

సికింద్రాబాద్: సికింద్రాబాద్ ఇందిరానగర్‌కాలనీ ఆలయంలో ఆదివారం చండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేసినట్టు ఆలయ చైర్మన్ సందీప తెలిపారు. బీదల బస్తీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో ఆలయ కమిటీ సభ్యులు శేషగిరిరావు, జీఎం మల్లేశ్, గోవింద్ కాకా, రాజమౌలి, ఆంజనేయులు, కాకా శ్రీను, వివేక్ పాల్గొన్నారు. మేడిబావిలోని పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ పరికిబండ కళాప్రకాశ్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు కొండల్ వెంకటేశ్వర్‌రావు, రాచమల్ల సంగీత్, పొట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో పూజలు

కంటోన్మెంట్: న్యూబోయిన్‌పల్లి చిన్నతోకట్ట సంజీవయ్యనగర్ వీకేర్ సెక్షన్‌లోని పోచమ్మ శివలింగేశ్వర స్వామి ఆలయంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, విద్యావతి దంపతులు పూజలు చేశారు. జంపన ప్రతాప్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించాలని కోరారు. సికింద్రాబాద్ గోల్డ్ షాప్‌నకు చెందిన నిర్వాహకులు చందా నీలిమ వెంకటేశ్, అఖిల్, ఆషిత పావని, ఏషిక కుటుంబ సభ్యులు అమ్మవారికి బంగారు పుస్తె, మెట్టెలు సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్, ఆలయ అర్చకులు ఎం.శేషాచార్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కడక్‌పురలోని సిద్ధిధాత్రి దుర్గామాత ఆలయంలో సైతం దంపతులు పూజలు చేశారు.

సంజయ్‌గాంధీనగర్‌లో

ఉస్మానియా యూనివర్సిటీ: బౌద్ధనగర్ సంజయ్‌గాంధీనగర్‌లో జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాభవాని లలితాత్రిపురసుందరీ దేవి అలంకారంలో పూజలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కంది శైలజ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

ఇందిరానగర్‌కాలనీ రోడ్డు నంబర్ 1లో చండీ హోమం

పోచమ్మ ఆలయంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, దంపతుల పూజలు

గాయత్రీదేవిగా బల్కంపేట ఎల్లమ్మ మూలవిరాట్‌కు గాజుల అలంకరణ

అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసిన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

సంజయ్‌గాంధీనగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ కంది శైలజతో స్థానిక మహిళలు

సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో యువతులు

దేవీ నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జయశ్రీ

చిక్కడపల్లి,అక్టోబర్ 6 బ్రహ్మకుమారీస్ చిక్కడపల్లి శాఖ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులను 9న చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభలో సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఇన్‌చార్జి జయశ్రీ తెలిపారు. ఆదివారం చిక్కడపల్లిలోని బ్రహ్మకుమారీస్ శాఖ కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ అధ్యాత్మిక ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు రశ్మిత, ప్రియాంక, కిషన్, రాజేశ్, కిషన్ పాల్గొన్నారు.

బోయిగూడలో మహిళలకు చీరల పంపిణీ

బోయిగూడలో మహిళలకు చీరలను పంపిణీ చేసిన బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్‌రాజు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 6: సనత్‌నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా బోయిగూడ ఐడీహెచ్‌కాలనీలో ఆదివారం తలసాని అభిమానులు, మహాశక్తి యూత్ ఫ్రెండ్స్ అసోసియేన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే తలసాని నూరేండ్లు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. నాయకులు గజ్జెల శ్రీను, వినోద్, శివ, సురేశ్, మల్లేశ్, కల్యాణ్, అరుణ్ పాల్గొన్నారు. తలసాని అభిమాన సంఘం నాయకుడు ఎన్.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల్లో భాగంగా గోమాతకు పూజలు చేసి, నిరుపేదలకు అల్పాహారం అందజేశారు. నాయకులు వినయ్, భరత్, రంజిత్, సురేశ్, శివప్రసాద్, సాయి, సంతోస్, రమాకాంత్, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు పూజలు చేసిన తలసాని అభిమానులు

నవరాత్రి ఉత్సవ్ 2024

దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి పోలీస్ హాకీ స్టేడియంలో జరిగిన కంట్రీక్లబ్ నవరాత్రి ఉత్సవ్ 2024 జోష్‌ఫుల్‌గా సాగింది. సంప్రదాయ దాండియా రిథమ్ నుంచి సరికొత్త డీజే మిక్స్‌కు అనుగుణంగా యువతలో ఉత్సాహం నింపే విధంగా లైవ్ డీజే, మూజిక్, సింగింగ్‌తో దాండియా నైట్స్ అలరించింది. – అమీర్‌పేట్

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నూతన ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డిని సన్మానిస్తున్న సంఘం నాయకులు

చిక్కడపల్లి, అక్టోబర్ 6: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి తెలంగాణ ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. సంఘం సమావేశంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. బీవీ కోటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా టీజీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ లేదు కావున తమకు అసరా పెన్షన్ సౌకర్యంతో పాటు రేషన్‌కార్డు ఇవ్వాలని కోరారు. ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. సంఘం నూతన ప్రధాన కార్యదర్శిగా బుచ్చిరెడ్డి ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఆనందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షులు యాదగిరి, పీఎల్ఎన్ రావు, అయ్యన్‌గౌడ్, రాజయ్య, సిద్ధికి, రామచంద్ర, నర్సింహ, సత్యనారాయణచారి పాల్గొన్నారు.

మేడిబావి ఆర్య సమాజ్ నూతన కమిటీ ఎన్నిక

నూతనంగా ఎన్నికైన మేడిబావి ఆర్య సమాజ్ నూతన కమిటీ సభ్యులు

సికింద్రాబాద్, అక్టోబర్ 6: మేడిబావి ఆర్య సమాజ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో నూతన కమిటీ వివరాలను వెల్లడించారు. అధ్యక్షుడిగా ఎంఆర్ రవీందర్, ఉపాధ్యక్షులుగా డి.జయరాజ్, ఈ.కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా టి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా భానుప్రకాశ్, కోశాధికారిగా ఈ. యశ్వంత్, ప్రచార కార్యదర్శిగా పృథ్వీరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా హనుమంతరావు, సాంస్కృతిక కార్యదర్శులుగా శ్రావణ్‌కుమార్, సతీశ్‌కుమార్, ఈసీ సభ్యులుగా అనసూయదేవి, బసంత్‌రాణి, రాజాకర్జున్, గుణాకర్, గోవింద్, రాజ్యలక్ష్మిని నియమించినట్లు వివరించారు.

ఆరోగ్య సంరక్షణకు సమయం వెచ్చించాలి

నెక్లెస్ ఫ్లైడ్ పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 6: ప్రతి రోజు ఆరోగ్య సంరక్షణ కోసం సమయం వెచ్చించాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. వాకింగ్, వ్యాయామం, యోగా కోసం వచ్చే ప్రజలకు పార్కుల్లో పచ్చదనంతో పాటు వ్యాయామ సామగ్రిని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. ఆదివారం నెక్లెస్ ఫ్లైడ్ పార్కులో గెయిల్ సంస్థ సీఎస్ఆర్‌లో భాగంగా సమకూర్చిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నెక్లెస్ ఫ్లైడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సమీర్ షా, ప్రధాన కార్యదర్శి వినీత్, ఉపాధ్యక్షుడు కె.యాదగిరి, కోశాధికారి దీపక్, బీజేపీ అధ్యక్షుడు వెంకట్, కిషన్‌లాల్, ప్రమోద్ జైన్, నవీన్ జైన్, వెంకటేశ్వర్ రావు, నీలేశ్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ టి.రాజశేఖర్‌రెడ్డి, నాయకులు రమేశ్‌రాం, వై.శ్రీనివాస్, ఎస్.రాజు, శివ రామకృష్ణ, శివలింగం, వై.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్యుపంక్చర్ క్యాంపునకు విశేష స్పందన

అక్యుపంక్చర్ క్యాంపులో వైద్యులను సత్కరిస్తున్న కోట నీలిమ

బేగంపేట్, అక్టోబర్ 6: బేగంపేట్ డివిజన్‌లోని పాటిగడ్డ ఎంబీటీనగర్‌లో ఆదివారం గౌర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ క్యాంపు నిర్వహించారు. ప్రఖ్యాత అక్యుపంక్చర్ నిపుణులు డాక్టర్ దీపక్ సుమారు వంద మంది రోగులకు అన్‌సైట్ చికిత్స చేశారు. ఈ శిబిరాన్ని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ సందర్శించి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు విశాల్ సుదం, చిరంజీవి, ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్యులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు

బీకేగూడ రబీందర్‌నగర్‌లో పూజలు నిర్వహిస్తున్న కాలనీకి చెందిన అపర్ణ, సరిత, రాధిక, జ్యోతి, శోభ, లక్ష్మి తదితరులు

అమీర్‌పేట్: జెక్‌కాలనీ అయోధ్య మెడికల్ షాప్ వనమాల రెసిడెన్సీ వద్ద భ్రమరాంబ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

అడ్డగుట్ట: మెట్టుగూడ విజయపురికాలనీలోని న్యూచైతన్య జూనియర్ కళాశాల, కోట రాజస్థాన్ కెరియర్ పాయింట్ జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మ పాటలతో ఆడపాడారు. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఉదయ్‌భాస్కర్, డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్ తోట, సహాయకులు అనిల్‌కుమార్, మౌనిక, శ్యామ్ పాల్గొన్నారు.

తలసాని ఆయురారోగ్యాలు కోరుతూ..

అమీర్‌పేట్: సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంతరావు, అశోక్‌యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బాలరాం తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్: ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ సికింద్రాబాద్ నాయకుడు మిట్టపల్లి బాబూరావు తలసానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

నవరాత్రుల్లో భాగంగా మోండా డివిజన్ కుమ్మరిగూడలోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కొలువైన అమ్మవారు

తెలుగు భాషా సాహిత్యాన్ని ప్రోత్సహిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న టీడీ జనార్దన్

చిక్కడపల్లి, అక్టోబర్ 6: తెలుగు భాషా సాహిత్యాలను ప్రోత్సహిస్తామని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ అన్నారు. విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ (వీజీఎఫ్) మూడో వార్షికోత్సవం, గజల్ పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జనార్దన్ గజల్ పుస్తకాలను ఆవిష్కరించారు. మాజీ సీఎం ఎన్టీఆర్ హయాంలో తెలుగు కవులకు, భాషా సాహిత్యాలకు వెలుగు వచ్చిందన్నారు. ఫౌండేషన్ కార్యదర్శి బిక్కి కృష్ణ సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ లవాడియా, సీనియర జర్నలిస్టు భగీరథ, ఇన్‌కంట్యాక్స్ రిటైర్డ్ చీఫ్ కమిషనర్ ఎం.నరసింహప్ప, టి.రామసత్యనారాయణ, సురారం శంకర్, రామశర్మ పాల్గొన్నారు.

నీతిలేని యుద్ధం సాగిస్తున్న ఇజ్రాయెల్

కె.బాలగోపాల్ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న రచయిత అచిన్‌వ నాయక్

చిక్కడపల్లి, అక్టోబర్ 6: పాలస్తీనా మీద ఇజ్రాయెల్ నీతిలేని యుద్ధం సాగిస్తున్నదని రచయిత అచిన్‌వ నాయక్ అన్నారు. మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల నేత కె.బాలగోపాల్ 15వ సంస్మరణ సభ జరిగింది. ఇజ్రాయెల్ మధ్యప్రాచ్య ప్రాంతాన్ని యుద్ధం అంచులకు తీసుకొస్తుందని విమర్శించారు. వలస పాలనలో పాలస్తీనాను విభజించి, నేడు పాలస్తీనా అస్థిత్వాన్నే ప్రమాదంలో పడేశారని విమర్శించారు. భారత్ చారిత్రకంగా చూసినట్లైతే పాలస్తీనాకు మద్దతు తెలుపుతూ వస్తున్నదని, అయితే నేడు బీజేపీ పాలనలో ఆ న్యాయమైన విధానానికి తిలోదకాలిచ్చి ఇజ్రాయెల్‌కు మద్దతు తెలపడం అన్యాయమని స్పష్టం చేశారు. భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు ఆయుధాల ఎగుమతి తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ట్రాన్స్ క్వీర్ హక్కుల కార్యకర్త తాషీ చోడుప్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక ప్రచురించిన పలు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేదిక నాయకులు ఎస్.జీవన్‌కుమార్, డాక్టర్ ఎస్.తిరుపతయ్య, వేమన, వసంతలక్ష్మి తదితరలు పాల్గొన్నారు.